# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | ఆదివారం, 27 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 81 | పేజీలు 08 | వెల : 6/-




## మూసీ సుందరీకరణ పేరుతో

# పేదల ఇళ్లు కూల్చొద్దు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లు కూల్చొద్దని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుతాన్ని కోరారు. శనివారం ముషీరాబాద్‌లో వివిధ అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో కలిసి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో అభివృద్ధి చెందుతున్న నగరాలలో హైదరాబాద్ ఒకటని, కానీ ఇక్కడి ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ, అద్వానపు రోడ్లు, వెలగని వీధి దీపాలు తదితర సమస్యలతో నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. హైదరాబాద్‌లో డ్రైనేజీ వ్యవస్థ అద్వానంగా మారిందని ప్రభుత్వం వెంట నే మేలుకోకపోతే రానున్న రోజుల్లో డ్రైనేజీ వ్యవస్థ స్తంభించిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో అభివృద్ధి పనులకు పలు మార్లు టెండర్లకు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని అన్నారు.

## మూసీ ప్రక్షాళనతో కడతేరనున్న ప్రజల కష్టాలు


6లో..

# ఇంటికే ఆర్టీసీ కార్గో...



- హైదరాబాద్‌లో రేపటి నుంచి షురూ
- త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా సేవలు
- రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ప్రత్యామ్నాయ ఆదాయాన్ని పెంచుకునే ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎసఆర్టీసీ) వినియోగ దారుల ఇళ్ల వద్దకే లాజిస్టిక్స్ (కార్గో) సేవలను విస్తరించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా దీన్ని మొదట ప్రయోగాత్మకంగా రాజధానిలో అమలు చేయనుంది. ఆదివారం (అక్టోబరు 27) నుంచి రాజధాని హైదరాబాద్‌లోని 31 కేంద్రాల నుంచి హోం డెలివరీ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ లాజిస్టిక్స్ సెంటర్ల నుంచి హైదరాబాద్‌లో ఎక్కడికైనా హోం డెలివరీ చేయవచ్చని ఆయన వివరించారు. రానున్న రోజుల్లో ఇంటి నుంచి ఇంటి వరకు సేవలు అందించేలా ఈ విభాగాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు తెలిపారు.

# వచ్చే నెల 30లోపు కులగణన

- పేదల్లో అతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు
- దీపావళి కానుకగా నిర్మాణాలకు శ్రీకారం
- ఉద్యోగులకు ఒక డీఏ
- పీపీపీ విధానంలో రోడ్ల నిర్మాణం
- ధాన్యం సేకరణకు ఆరు వేలకు పైగా కేంద్రాల ఏర్పాటు
- రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం
- దీపావళి టపాసుల కంటే ముందే రాజకీయ బాంబులు : పొంగులేటి



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్రంలోని పేదల్లో అతి పేదలకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీపావళి కానుకగా ఈ మేరకు ప్రకటించింది. అయితే పండుగ రోజు అమావాస్య కాబట్టి, ఆ తర్వాత (ఒకట్రెండు రోజులకు) వాటి నిర్మాణాలకు శ్రీకారం చుడతామని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏల్లో ఒక దాన్ని దీపావళి కానుకగా ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి సుమారు ఐదు గంటలపాటు కొనసాగిన ఈ భేటీ వివరాలను బీసీ సంక్షేమం, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పొంగులేటి మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏల్లో ఒక్కదాన్ని మాత్రమే ఇస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వారు ఈ విషయాన్ని అర్థం చేసుకుని, ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 317 జీవో, 46 జీవోలకు సంబంధించి ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం తన నివేదికను సమర్పించిందని చెప్పారు. ఈ నేపథ్యంలో స్పౌజ్, హెల్త్, మ్యూచువల్ ప్యాటర్న్‌లలో బదిలీలకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ధాన్యం సేకరణకు గాను మొత్తం ఆరువేల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు క్యాబినెట్ గ్రీన్ సిగల్ ఇచ్చిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రూ.20 వేల కోట్ల విలువైన ధాన్యం రైస్ మిల్లుల వద్ద ఉండిపోయిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం ప్రభుత్వానికి పలు సూచనలు చేసిందని తెలిపారు. వాటి ప్రకారం ధాన్యం సేకరణ నుంచి డిఫాల్టర్లను పూర్తిగా తప్పించేందుకు మంత్రివర్గం నిర్ణయించిందని వివరించారు. ప్రముఖ నటుడు బాలకృష్ణకు చెందిన సినిమా స్టుడియోకు ప్రభుత్వం భూములు కేటాయించిందా? అని పాత్రికేయులు అడగ్గా అలాంటిదేమీ లేదని పొంగులేటి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో రాజకీయ బాంబులు పేలతాయని మీరు తాజాగా చెప్పారు కదా? అవి ఎప్పుడు పేలబోతున్నాయి అని అడగ్గా 'దీపావళి టపాసుల కంటే ముందే అవే పేలతాయి' అని ఆయన జవాబిచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 17న జీవో 18ని విడుదల చేసిందని గుర్తు చేశారు. దాని ప్రకారం అసెంబ్లీలో చేసిన తీర్మానం మేరకు సామాజిక, ఆర్థిక, కుల సర్వే (గణన)కి సంబంధించిన విధి విధానాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. నవంబరు 30లోపు ఆ సర్వేను పూర్తి చేసేందుకు నిర్ణయించామని అన్నారు. ఇందుకు సంబంధించి సోమవారం జిల్లా కలెకర్లతో సమావేశాలు నిర్వహిస్తామనీ, మండలాధికారులకు శిక్షణా కార్యక్రమాలు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ సర్వేకు సంబంధించి 150 ఇండ్లను ఒక గ్రూపుగా పరిగణిస్తామని తెలిపారు. ఇప్పటికే జిల్లాల్లో అధికారులు 50 ఇండ్ల చొప్పున సర్వే నిర్వహించారని వివరించారు. తద్వారా ఒక్కో ఇంటి సర్వేకు ఎంత సమయం పడుతుందనే విషయాన్ని వారు అంచనా వేశారని తెలిపారు. ఆ ప్రకారంగా 20 రోజుల్లోపు సర్వేను పూర్తి చేయొచ్చనే నిర్ధారణకు వారు వచ్చారని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. గత బీఆర్ఎస్ సర్కారు ఒక్క రోజులోనే సమగ్ర కుటుంబ సర్వే అంటూ హడావుడి చేసినా, దాని వివరాలను మాత్రం వెల్లడించలేదని విమర్శించారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ మార్గదర్శక త్వంలో కాంగ్రెస్%ొ% కులగణనకు కట్టుబడి ముందుకె ఖతోందని చెప్పారు. మన రాష్ట్రంలో చేపట్టబోయే మిగతా 7లో..

# రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ టాప్

- స్థిరాస్తి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం
- మూసీ నిర్వాసితుల కోసం ప్రత్యేక టవర్లు
- నరెడ్కో ప్రాపర్టీ షోలో డిప్యూటీ సీఎం భట్టి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో హైదరాబాద్ దేశంలోనే ముందంజలో ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు ఇటీవల విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో నరెడ్కో (నేషనల్ రియల్ ఎస్టేట్ డెవల్‌పమెంట్ కౌన్సిల్) ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రాపర్టీ షోను డిప్యూటీ సీఎం భట్టి శనివారం సందర్శించారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. హైడ్రా కూల్చివేతలపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరుగుతుందన్నారు. అన్ని అనుమతులు ఉన్న నిర్మాణాల జోలికి హైడ్రా వెళ్లదని స్పష్టం చేశారు. ఇక, మూసీ నిర్వాసితులకు మెరుగైన జీవితం ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. మూసీ నిర్వాసితుల కోసం వారు ప్రస్తుతమున్న ప్రాంతంలోనే టవర్లు నిర్మించి ఇళ్లు కేటాయిస్తామని తెలిపారు, మిగతా 7లో..

# స్కిల్ వర్శిటీకి మేఘా చేయూత

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో మరో ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం అ త్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) ముందుకొచ్చింది. మొత్తం యూనివర్సిటీ క్యాంపస్ ని ర్మాణానికి మేఘా కంపెనీ తమ కార్పొరేట్ సో షల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కో ట్లు కేటాయించింది. వీటితో యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలను నిర్మించే బాధ్యతలను స్వీకరించింది. ప్రపంచ స్థాయి అ ధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులు ఉండేలా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు కంపెనీ ముందుకు వచ్చింది. శనివారం సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో మేఘా కంపెనీ ఎండి కృష్ణారెడ్డి నేతృత్వం లో ఆ కంపెనీ ప్రతినిధుల బృందం సంప్రదింపు లు జరిపింది. ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, పొంగులేటి, శ్రీనివాస్ రెడ్డి, ఎంపి అనిల్ కుమార్ యాదవ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.



**వారం రోజుల్లోగా భవన డిజైన్‌లకు తుది రూపు ఇవ్వాలి**

ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు మెఘా కంపెనీ చర్చలు జరిపింది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ ని ర్మాణం చేపడుతామని మెఘా ప్రకటించింది. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చే సుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వివిఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంఓయూ పై సంతకాలు చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
27-10-2024


## నవంబర్ 7 నుంచి సైన్స్ టెస్ట్ సంబరాలు



చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాల 2024 పోస్టర్ ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతులు మీదుగా ఆవిష్కరణ చేశారు. బాల బాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోసం నవంబర్ 7న పాఠశాల స్థాయి, నవంబర్ 21న మండల స్థాయి, నవంబర్ 28న జిల్లా స్థాయిల్లో సైన్స్ టెస్ట్ సంబురాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పరిక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబర్ 14, 15, 16 తేదిల్లో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పులి జైపాల్, గౌరవ అధ్యక్షుడు బాస రాజేశ్వర్, ఉపాధ్యక్షులు శ్రీహరి ఆచార్య, తుక్కడి నారాయణ, కోశాధికారి పండరి, న్యాయవాదులు శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఊషూ లో మెడల్ సాధించిన ఆకాంక్షకు ప్రశంసలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఇంటర్నేషనల్ ఊషూ ఛాంపియన్షిప్ లో మెడల్ సాధించిన విజయ్ హై స్కూల్ విద్యార్థి ఎమ్. ఆకాంక్షను పాఠశాల వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత ప్రశంసించారు. నేషనల్ ఊషూ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జార్జియా లోని బటుమి ఓపెన్ ఇంటర్నేషనల్ ఊషూ ఛాంపియన్షిప్ లో విజయ్ హై స్కూల్లో 10వ తరగతి చదువుతున్న ఆకాంక్ష క్వాయిన్ షూ విభాగంలో అద్భుత ప్రతిభను ప్రదర్శించి సిల్వర్ మెడల్ సాధించింది. అదేవిధంగా జాయిన్ షూ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించింది. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఖండాంతరాల్లో రాణించడం పట్ల డాక్టర్ అమృతలత హర్షం వ్యక్తం చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి మెడల్ సాధించి తిరిగి వచ్చిన ఆకాంక్షను అభినందించారు.

## రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేను కలిసిన పిసిసి చీఫ్ మహేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షునిగా మల్లికార్జున్ ఖర్గే ఎన్నికై రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన నివాస గృహానికి వెళ్లి మర్యాదపూర్వ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీని కలిసి వారితో భేటీ అయ్యారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గౌతమ్, లిఖిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ సురేష్ తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచిన గౌతమ్, లిఖిత ఈనెల 28 నుంచి 30 వరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 బాల బాలికల వాలీబాల్ టోర్నమెంట్లో నిజామాబాద్ జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. గన్నారం జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి బి. గౌతమ్, కే. లిఖిత రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ సురేష్ ను, విద్యార్థులను అభినందించారు.

# బీసీ కమిషన్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు





సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 29న నిజామాబాద్ కు విచ్చేయనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. బీ.సీ కమిషన్ పర్యటనను పురస్కరించుకుని శనివారం ఐ.డీ.ఓ.సీలో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఆయా శాఖల అధికారులకు వారు నిర్వర్తించాల్సిన విధుల గురించి వివరిస్తూ, బాధ్యతలను పురమాయించారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఈ నెల 29న నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని బీసీ కమిషన్ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల దామాషాపై అభిప్రాయాలు సేకరిస్తుందని అన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన వారు, భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కామారెడ్డి జిల్లాకు చెందిన వారు రాతపూర్వకంగా తమ అభిప్రాయాలను కమిషన్ కు నివేదించవచ్చని తెలిపారు. అభిప్రాయాల సేకరణ కోసం విచ్చేస్తున్న బీ.సీ కమిషన్ పర్యటన గురించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. కమిషన్ పర్యటనను పురస్కరించుకుని ఆయా శాఖల వారీగా అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను తు.చ తప్పకుండా పాటించాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అత్యంత కీలకమైన అంశంపై కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్న దృష్ట్యా, ఈ ప్రక్రియకు ఎక్కడ కూడా ఏ చిన్న అవాంతరం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. తమ అభిప్రాయాలను కమిషన్ కు నివేదించేందుకు హాజరయ్యే వారికి సహకరించేందుకు వీలుగా రెండు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ హెల్ప్ డెస్క్ ల వద్ద సరిపడా సిబ్బందిని, అవసరమైన స్టేషనరీని అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను అందజేయాల్సి ఉన్నందున రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్ విభాగాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం వినతి పత్రాలతో కూడిన పూర్తి వివరాలు, వీడియోలు, ఫోటోగ్రాఫ్స్ తదితర వాటిని కమిషన్ కు సమర్పించాల్సి ఉన్నందున అన్నింటినీ జాగ్రత్తగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. కాగా, ఎలాంటి ఒడిదుడుకులకు తావులేకుండా అవసరమైన బందోబస్తును ఏర్పాటు చేస్తామని అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు తెలిపారు. సన్నాహక సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి స్రవంతి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న పీఆర్సి బకాయిలను చెల్లించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

**మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులు అత్యంత శ్రమ దోపిడీకి గురవుతున్నారు**

**వీరిని పర్మనెంట్ చేయడంతో పాటు రూ.26వేల వేతనం అమలు చేయాలి**

**ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలి, తోలు వొలుస్తాం అని అధికారి బెదిరించడం సరికాదు**

**ఆర్మూర్ మున్సిపాలిటీ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం**

**బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ/ఆర్మూర్



ఆర్మూర్ మున్సిపల్ కార్మికులకు 2021 పీఆర్సీ బకాయిలను చెల్లించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ ఆధ్వర్యంలో ఆర్మూర్ మున్సిపల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఆర్మూర్ మున్సిపల్ కార్మికులకు 2021లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సి బకాయిలను ఆర్మూర్ మున్సిపల్ కార్మికులకు ఇంతవరకు ఇవ్వకపోవడంపై ఆర్మూర్ మున్సిపాల్టీ పై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని రకాల కార్మికులకంటే మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులే అత్యంత శ్రమ దోపిడి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమది ప్రజా ప్రభుత్వమని చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలని, ఆలోపు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను వేధిస్తే సహించేది లేదని, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ కార్మికులను ఉద్దేశించి ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని, తోలు వొలుస్తానని బెదిరించడం ఒక ప్రభుత్వ అధికారి మాట్లాడేమాటలు కావని దండి వెంకట్ తెలియజేశారు. మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు చట్టబద్ధంగా రావాల్సిన పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ బకాయిలను గత రెండు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని ముందు వాటిపై దృష్టి సారించాలని కమిషనర్ నుకోరారు. పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ బకాయిలు పేరుకు పోవడానికి కారణం 7 మందితో గ్రూప్ లు చేయడం వల్లేనని తెలిపారు. మహిళా కార్మికులు అనారోగ్యానికి గురైతే ఈఎస్ఐ లివ్ తీసుకోవాల్సి ఉంటుంది కానీ ఈఎస్ఐ లివ్ పెడితే కార్మికులను పనిలో నుంచి తోలగిస్తామని శానిటేషన్ ఎస్ఐ బెదిరిస్తున్నారని తెలిపారు. మహిళా కార్మికులు బాత్ రూం కు వెళ్తే ఎంత సేపు వెళ్తారని అవమానిస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తరహాలో మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులతోనే సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ల ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, ఆర్మూర్ మున్సిపల్ అధ్యక్షులు సి. హె. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, ఓ. పాండు, బి. రాజన్న, ఓ. ఆర్. అక్షయ్, ఓ. యాదగిరి, చెరుకు గంగు, సుశీల, చెరుకు లక్ష్మి పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యా లయాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో శనివారం ఆకస్మిక తనిఖీ చేసారు.ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. బోధన్ సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఎడపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో పలు అంశాలపై చర్చించారు. జాన్కంపేట్,ఇబ్రహీంపూర్, ఠాణాకలాన్ గ్రామాలకు చెందిన ధరణి రికార్డులను, ఫైల్స్ ను పరిశీలించి కొన్నింటికి సర్వే నెంబర్లు తప్పుగా ఉన్నాయని,మరి కొన్నింటికి లెటర్స్ డ్రాఫ్ట్ తప్పుగా వచ్చాయని గుర్తించి వీటికి సంబంధించిన రివైజ్డ్ లెటర్ లను తిరిగి పంపాలని తహసీల్దార్ కు సూచించారు.కార్యా లయంలో సిబ్బంది సమయపాలన పాటించాలని ప్రజల సమస్యలు,దరఖాస్తులు వంటి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనుష, ఆర్ఐలు వినోద్,జయప్రకాష్,సర్వేయర్ రమేష్,రఘు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను కలిసిన పూర్వ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ/డిచ్పల్లి

నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి లోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో నూతనంగా నియమించ బడిన వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు ను తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పంచరెడ్డి చరణ్, టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలను వీసి దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. నూతనంగా బాలికల వసతిగృహం నిర్మించాలని, విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని, స్పోర్ట్స్ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని, నూతన కోర్సులను ప్రవేశ పెట్టడంతో పాటు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను కూడా ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా విశ్వవిద్యాలయంలో వివిధ శాఖలలో బోధన, బోధనేతర సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుందని దానిపై దృష్టి సారించాలని, పరిశోధన విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహం నిర్మించాలని, న్యాక్ గుర్తింపు కోసం విశ్వవిద్యాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని దానికి తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం తరపున కావలసిన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
27-10-2024


# ఘనంగా సిపిఎం పార్టీ 23వ జిల్లా మహాసభలు





## సమస్యల పరిష్కార లక్ష్యంగా ప్రజా పోరాటాలు రూపొందిస్తాం

### రాష్ట్ర నాయకులు టీ. జ్యోతి, పాలడుగు భాస్కర్, ఎస్వీ రమ

### భారీ ర్యాలీతో ఎరుపెక్కిన నిజామాబాద్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ 23వ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చౌరస్తా నుంచి రైల్వే స్టేషన్ మీదుగా చెన్నై షాపింగ్ మాల్ రూట్ లో భారీ ర్యాలీ నిర్వహించి సభా ప్రాంగణం రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు చేరుకున్నది. ఈ ర్యాలీలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. జ్యోతి, పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్. రమ, జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు సుజాత, కొండ గంగాధర్, జంగం గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులందరూ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ర్యాలీలో ప్రజానీకం పాల్గొన్నారు. ర్యాలీకి హాజరైన భాస్కర్, రమేష్, పెద్ది వెంకట్రాములు మాట్లాడారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియం చేరుకున్నాక జండా ఆవిష్కరణ చేసుకొని, సభ ప్రారంభంలో సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రమేష్ బాబు ఈ సభకు అధ్యక్షత వహించారు.

### దేశంలో మతోన్మాద ప్రమాదం పొంచి ఉంది.. జ్యోతి

అనంతరం నాయకురాలు టి. జ్యోతి మాట్లాడుతూ... భారతదేశానికి మతోన్మాద ప్రమాదం పొంచి ఉందని, ప్రజా సమస్యలు పట్టించుకోకుండా చిల్లర తగాదాలు ముందేసుకుని కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ ఒకరినొకరు దూషించుకుంటూ ప్రజా సమస్యలన్ని పక్కతోవ పట్టిస్తున్నారు. ప్రజా సమస్యల పైన ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయట్లేదన్నారు.



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రచార ఆర్భాటమే చేస్తుంది తప్ప ప్రజల కోసం పనిచేయడం లేదని విమర్శించారు. పైగా మతోన్మాద విధానాలని క్షేత్రస్థాయికి తీసుకొస్తూ.. ప్రజల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ.. కులమత బేధాలను రెచ్చగొడుతూ.. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారన్నారు. నేటికీ మహిళలకు రక్షణ లేదు, బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలు రెండో తరగతి వ్యక్తులుగా చూడబడుతున్నారని, వీరికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్ సంస్థలకు, అంబానికి, ఆదానికి ఊడిగం చేస్తుందని జ్యోతి అన్నారు. అలాగే రాష్ట్ర విషయానికొస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని, అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒక్క ఉచిత బస్సు సౌకర్యం మాత్రమే అమలవుతున్నది కానీ, బస్సుల సంఖ్య సరిపోక ప్రయాణికులు, మహిళలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. అన్ని సమస్యలను పరిష్కారం చేయాలని ఇచ్చిన హామీలను అమలు చేయాలని వ్యవసాయ కార్మికులకు 12,000 కూలి బందు ఇవ్వాలని, రైతన్న పంటలకు గిట్టుబాటు ధర ఎలాంటి దోపిడీ లేకుండా కల్పాపించలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ క్షేత్రస్థాయి నుంచి కేంద్ర స్థాయి వరకు మహాసభలు జరుపుకుంటున్న దశలో ఉన్నాం అన్నారు. గత మూడు సంవత్సరాల పనిని సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొని, నూతన కమిటీని ఎన్నుకొని, రాగల మూడు సంవత్సరాల కోసం పోరాడటానికి సిద్ధంగా ఉంటుందని అన్నారు. పరిశ్రమలు నెలకొల్పితే నిరుద్యోగ సమస్య తీరుతుంది.. కానీ ఉన్న పరిశ్రమలే మూతపడుతున్నాయి.. పలమడుగు భాస్కర్ సిపిఎం పార్టీ జిల్లా ఇన్చార్జి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. జిల్లాలో పరిశ్రమలు తక్కువ ఉన్నాయని, పరిశ్రమలు పెరిగితే నిరుద్యోగ సమస్య తీరుతుంది కానీ ఉన్న పరిశ్రమలనే మూత బడతున్నాయన్నారు. అధికారంలోకి రాకమందు టిఆర్ఎస్ గాని కాంగ్రెస్ గాని బోధన్ షుగర్ ఫ్యాక్టరీని, నిజాం కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని నమ్మ పలికారన్నారు. ఎంపీ అరవింద్ పోయినసారి ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తామని బాండ్ పేపర్లు రాసిచ్చారు అయినా ఐదు సంవత్సరాలలో చేయలేకపోగా మళ్లీ ఎన్నికలు వచ్చినప్పుడు కలబొల్లి మాటలు, మాయమాటలు చెప్పి రైతాంగన్ని ఏ మార్చి మళ్లీ ఎంపీ అయిన్రు అన్నారు. ఇంతవరకు ఆ ఊసే ఎత్తటం లేదని, వీటన్నిటి సమస్యలు పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఈ మహాసభల్లో నిర్ణయం చేసి పోరాట విధానాలను రూపొందించుకొని భవిష్యత్తులో ముందు సాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### నిజామాబాద్ జిల్లాలో అత్యధిక సంఖ్యలో బీడీ కార్మికులు.. రమ

రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్. రమ మాట్లాడుతూ.. జిల్లాలో పెద్దగా పరిశ్రమలు లేకపోయినా బీడీ పరిశ్రమ పెద్దదని నిజామాబాద్ జిల్లాలో అత్యధిక సంఖ్యలో బీడీ కార్మికుల పనిచేస్తున్నారన్నారు. అయినా వారి శ్రమని నిరంతరం స్వేచ్ఛగా దోపిడీ చేస్తున్నారు అందుకు ప్రభుత్వాలు సహకరిస్తున్నాయని, ఏ ప్రభుత్వం వచ్చినా అనేక మాటలు చెబుతున్నారు కానీ ఆచరణకు వచ్చేవరకంటే భూస్వాముల పక్కన, పెట్టుబడిదారుల పక్కనే ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే బీడీ కార్మికులకు పింఛన్ ఇస్తామన్న విషయాన్ని మర్చిపోయి వారిని దోపిడీ చేసేందుకు అవకాశం కల్పిస్తున్నారు. అలాగే దసరా కానుకగా వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పింఛన్లు, ఇతర పింఛన్లన్నీ 4016 చేసి ఇస్తామని నమ్మబలికిన సీఎం రేవంత్ రెడ్డి వాటిని పక్కకు పెట్టి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. ఈ విధానాలన్నీ భవిష్యత్తులో అమలు చేసుకునే విధంగా పార్టీ పోరాటాలు రూపొందించుకుని ముందుకు నడుస్తుందని ప్రజలందరూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, జిల్లా కార్యదర్శి సిర్పలింగం పాటలు పాడి సభను అలరించారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులందరూ ప్రసంగించగా సుజాత ముగింపు పలికారు.

# ఎడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా స్వామిగౌడ్




టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రావుట్ల స్వామిగౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామకమిటీని ఎన్నుకొన్నారు. ఈమేరకు ఉపాధ్యక్షుడుగా కటకం సాయన్న, ప్రధాన కార్యదర్శిగా మైదాం ప్రతాప్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా జోగ్గరి సుదర్శన్, కార్యవర్గ సభ్యులుగా నవీన్ కుమార్, మనోజ్, సాయిలు, గంగాధర్, మహబూబ్, హబీబ్, గోపి, శివరామ ప్రసాద్, రాజ్ కుమార్, రత్నాకర్ రెడ్డి, ఫరాన్, తదితరులను ఎన్నుకొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో శనివారం చోటుచేసుకొంది. వివరాలిలా ఉన్నాయి. గత వారంక్రితం గ్రామానికి చెందిన సయ్యద్ మౌలా(55), అతని మిత్రుడు ఫెరోజ్ లు కలిసి ఆర్మూర్ నుండి జాన్కంపేట్ వైపు బైకుపై తిరిగి వస్తుండగా ఆర్మూర్ పరిధిలో ప్రమాదవశాత్తు బైకుపై నుండి కింద పడడంతో సయ్యద్ మౌలానా తలకు తీవ్రగాయాలై రక్త స్రావం అయింది. ఫెరోజ్ కు పాక్షిక గాయాలయ్యాయి. దీంతో స్థానికులు వారిద్దరినీ 108లో హుటాహుటిన నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు తలకుతీవ్ర గాయలైన సయ్యద్ మౌలా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ కు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంత రెడ్డి రాజిరెడ్డిని ఘనంగా సన్మానించారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టినందుకు ఆయనను అభినందించారు. యువతకు, విద్యార్థినీ, విద్యార్థులకు వారి బంగారు భవిష్యత్తుకు గ్రంథాలయ సంస్థ ఎంతో ఉపయోగపడుతుందని, అంతటి గొప్ప సువర్ణ అవకాశం దక్కినందుకు సంతోషం వ్యక్తం చేశారు. చైర్మన్ ను కలిసిన వారిలో అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు ప్రసాద్ రావు, లావు వీరయ్య, కోశాధికారి ఈవీఎల్ నారాయణ, నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు శిర్ప హనుమాన్లు, జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, రాధాకృష్ణ, సుధాకర్ రావు ఉన్నారు.

# టపాకాయల దుకాణదారులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి

### నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ క్రైమ్



దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాదారులు తప్పనిసరిగా సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని ఇంచార్జీ సి.పి సింధూ శర్మ వెల్లడించారు. దీపావళి పండుగ సందర్బంగా నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు వారి వారి సంబంధిత పోలీస్ డివిజనల్ అధికారి కార్యాలయం నుంచి ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలన్నారు. దానికి సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజినల్ స్థాయి అధికారిని సంప్రదించాలని సూచించారు. ఎవరైనా సంబంధిత పోలీస్ డివిజనల్ స్థాయి అధికారి నుంచి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు -1884, రూల్స్ - 1933 సవరణ 2008 ప్రకారంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. దుకాణాదారులు తప్పక పాటించాల్సిన నిబంధనలు టపాకాయల దుకాణాలు సంబందిత ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పాలి. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందపర్చాలి. ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించరాదు జనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు. అదేవిధంగా కళ్యాణ మండపాలలో, సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పరాదు తాత్కాలిక టపాకాయల దుకాణాలలో ఫైర్ కు సంబంధించిన జాగ్రత్తలు తప్పక పాటించేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి ఈ దరఖాస్తు ఫారం పోలీస్ వెబ్సైట్ లో ఆన్లైన్లో పొందుపరిచిన దరఖాస్తు ఫారం డౌన్లోడ్ చేసుకొని పూర్తి వివరాలతో సంబంధిత ఎ.సి.పి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలి.

# జాతీయస్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్‌కు జునేరా



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలకు విజయ్ హై స్కూల్ విద్యార్థి జునేరా హుస్సేన్ ఎంపికైనట్లు కరస్పాండెంట్ వీ. ప్రభాదేవి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఇటీవల జోగులాంబ గద్వాల్ జిల్లాలో జరిగిన అండర్ 17 రాష్ట్రస్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్ లో 35 కేజీల వ్యక్తిగత శరీర బరువు కేటగిరిలో ప్రాతినిధ్యం వహించి గోల్డ్ మెడల్ సొంతం చేసుకుంది. దీంతో జాతీయ స్థాయి అంతర్ పాఠశాలల పోటీలకు ఎంపికైంది. తన కేటగిరిలో అగ్రస్థానంలో నిలిచి గోల్డ్ మెడల్స్ సాధించిన జునేరా మధ్యప్రదేశ్ లో జరగనున్న జాతీయస్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్ర తరపున ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విజయ్ విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# యాదాద్రి అనాధాశ్రమానికి రెండు లక్షల నిత్య అవసర వస్తువులు పంపిణీ




టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం పుట్టపాక గ్రామం. షేర్ దవిజన్ సేవా సంస్థ హైదరాబాద్ వారు ట్రస్ట్ చైర్మన్ పి నారాయణ గారు పుట్టపాక లో శ్రీ యాదాద్రి అనాధాశ్రమానికి విచ్చేసి రూపాయలు రెండు లక్షల విలువైన నిత్యవసర సరుకులు ఇచ్చినారు బియ్యం కందిపప్పు మంచి నూనె చక్కెర మినప గుండ్లు దొడ్డు రవ్వ సన్న రవ్వ గోధుమపిండి పసుపు కారం జీలకర్ర రెండు ఫ్యాన్లు ఒకటి గీజర్ మిక్సీ ఉప్పు ఈ విధంగా రెండు లక్షల రూపాయలు గల సరుకులు ఆశ్రమానికి ఇచ్చినారు నా వంతు సహకారం ఆశ్రమానికి నిరంతరం అందిస్తానని చెప్పినారు శ్రీ యాదాద్రి అనాధ ఆశ్రమ ట్రస్ట్ చైర్మన్ వర్కాల చంద్రశేఖర్ మాట్లాడుతూ మా ఆశ్రమానికి విచ్చేసి అభాగ్యులకు నిత్యవసర సరుకులు 2 లక్షల రూపాయల వరకు అందించిన షేర్ దవిజన సేవా సంస్థ చైర్మన్ పి నారాయణ ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఆశ్రమం 16 నెలల నుండి ఆశ్రమం నడిపిస్తున్నాము ఆశ్రమంలో ఇప్పుడు పదిమంది ఉన్నారు దాదాపుగా ఇప్పటిదాకా కొన్ని నెలలు ఆశ్రమంలో ఉన్న వాళ్లను తొమ్మిది మంది నీ ఆశ్రమం నుండి వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగినది కొంతమంది దారి తప్పి వచ్చిన వాళ్ళని వారి అడ్రస్ తెలుసుకుని కూడా వారి ఇంటికి పంపియడం జరిగినది కుటుంబంలో సమస్యలు ఉంటే పరిష్కారం చేసి కూడా పంపడం జరిగినది ఈ విధంగా మేము అనేక రకాలుగా ఆశ్రమం సేవలందిస్తూ ముందుకు తీసుకెళుతున్నాము ఈ విధంగా ఆశ్రమాన్ని దాతలు సహకారంతో ముందుకు తీసుకెళుతున్నాము ఈ కార్యక్రమంలో ఆశ్రమ కార్యదర్శి రావిరాల మల్లేష్. ఉపాధ్యక్షులు చిట్యాల వెంకటేష. గజం హనుమంతు. కమిటీ సభ్యులు కేశవరెడ్డి యాదవ రెడ్డి. గ్రామస్తులు వనం స్వామి. గజం రమేష్. సిరిపోతు శ్రీనివాస్. కోన మల్లేశా. రావిరాల లోకేష్. తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రజాపాలన కాదు..విద్యార్థి వ్యతిరేక పాలన..

### విద్యార్థుల గోస పట్టించుకోని ప్రభుత్వం

### ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వినర్ గుగులోతు సూర్య ప్రకాష్

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్నది ప్రజాపాల కాదని విద్యార్థుల వ్యతిరేక పాలనని ఎస్ఎఫ్ఐ జి ల్లా కో కన్వినర్ గుగులోతు సూర్య ప్రకాష్ అన్నారు. శనివారం బయ్యారం మండలంలోని బాలా నగర్ నుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు స్కాలర్షిప్స్ ఇవ్వాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 8000 వేల కో ట్ల స్కాలర్షిప్ విడుదల చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో మందు బాబులకు రక్షణగా అబ్కారి శాఖకు మంత్రి కేటాయిస్తారు. కానీ దేశ అభివృద్ధి కోసం పాటుపడే విద్యార్థులకు



విద్యాశాఖ మంత్రి కేటాయించక పోవడం అంటే విద్యా వ్యతిరేక పాలనే అని సూర్య ప్రకాష్ అన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం లో ఇన్చార్జి అధికారికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులు భూక్యా రాజేష్, మండల నాయకులు వంశి, వరుణ్, మోహన్ విద్యార్థులూ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 27-10-2024



# ప్రమాదవశాత్తు చెరువులోపడి వృద్ధురాలు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



ప్రమాద వశాతు చెరువులో పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. ఎఎస్ ఐ గంగాధర్ తెలిపినప్రకారం వివరాలు ఇలాయున్నాయి. మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధి కల్లడి గ్రామానికి చెందిన మోతే గంగుబాయ్ అనే 90 సంవత్సరాల వృద్ధురాలు, బట్టలు ఉతకటానికి, గ్రామానికి దగ్గరలోయున్న చెరువు దగ్గరికి వెళ్ళింది. కాలకృత్యాలు తీర్చుకోవటానికి వెళ్లి ప్రమాదవషత్తు చెరువులోపడి మృతి చెందింది.మృతురాలి కుమారుడు మోతే భోజన్న పిర్యాదుమేరకు, కేసునమోదు చేసినట్లు ఎఎస్ ఐ గంగాధర్ తెలిపారు.

# ఎడపల్లి పెద్ద చెరువులో పడి మహిళ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



కాలకృత్యాలు తీర్చుకొనేందుకు వెళ్లిన మహిళ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలకేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి..ఎడపల్లి గ్రామానికి చెందిన అంబటి నాగమణి అనే 56 సంవత్సరాల మహిళ శుక్రవారం సాయంత్రం కాలకృత్యాలు తీర్చుకొనేందుకు వెళ్లి కనబడకుండా పోయిందని తెలిపారు.శనివారం ఉదయం గ్రామ చెరువులో మహిళ శవంతేలి ఉండడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారని తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మహిళ శవాన్ని బయటకు తీయించి అంబటి నాగమణిగా గుర్తించారు.శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతురాలి కొడుకు అంబటి నాగరాజు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎస్ ఐ రాజా శేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామానికి చెందిన సయ్యద్ ఫిరోజ్,మౌలాన అనే ఇద్దరు వ్యక్తులు స్వంత పనిమీద కామరెడ్డికి వెళ్లి, తిరిగి ఆర్మూర్ మీదుగా జానకంపేట్ వస్తున్నా సమయంలో సయ్యద్ ఫిరోజ్,బైక్ ను అతి వేగంగా నడపడంతో , మాక్లూర్ పోలిస్ స్టేషన్ పరిది రాంచంద్రపల్లి గ్రామంవద్ద, బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడడంతో మౌలాన తలకు, ఇతరచోట్ల బలమైన గాయాలు కావడంతో, హాస్పిటల్లో చేర్పించగా చికిత్స పొడుతూ శుక్రవారం మృతి చెందాడని, మృతుని భార్య సలీమాబి పిర్యాదు మేరకు సయ్యద్ ఫిరోజ్ పై కేసునమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని మాక్లూర్ ఎస్ ఐ రాజా శేఖర్ తెలిపారు.

# విధి ఆడిన వింత నాటకంలో ఓ నిరుపేద కుటుంబం వీధిన పడింది

## తల్లిదండ్రులను కోల్పోయిన ఆ చిన్నారులు

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

టైమ్స్ అఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రం లోని విధి ఆడిన వింత నాటకంలో కుటుంబం వీధిన పడింది గత ఆరు సంవత్సరాల క్రితం గుండాల సరిత తల్లి, అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. ఆ తర్వాత తండ్రి లింగయ్య కూలినాలి పనులు చేసుకుంటూ ఇద్దరి పిల్లల్ని చదివించుకుంటూ కన్న తల్లిని పోషించుకునేవాడు దురదృష్టవశాత్తు గత ఆరు నెలల క్రితం తండ్రి మరణించడంతో పిల్లలు అనాధలయ్యారు. ప్రస్తుతం ఆ ఇద్దరు ఆడపిల్లలు లిఖిత(14), నికిత(13), నూతనకల్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 9వ తరగతి అభ్యసిస్తున్నారు. సెలవు రోజుల్లో కూలి నాలి పనులు చేసుకుంటూ వృద్ధురాలైన తన నానమ్మ ఐలమ్మను పోషించుకుంటున్నారు కనీసం ఉండటానికి ఇల్లు లేదు ఇంట్లో నిత్యవసర సరుకులు లేవు దయని స్థితిలో ఉన్నారు. నా అనే వాళ్ళు ఎవరూ లేకపోవడంతో దిక్కు తోచని పరిస్థితిలో కొట్టుమిట్టాలాడుతున్నారు తమను ఆదుకోవాలని సహాయం కోసం ఎదురుచూస్తున్న చిన్నారులు

# రోడ్డు పనులు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామం నుండి గణేషు డొంక ద్వారా తిరుమలా పురం గ్రామం వెళ్లే రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,మాజీ ఎంపీపీ కోప్పూరి పూర్ణయ్య ప్రారంభించారు. రెండు కోట్ల 75 లక్షలు విలువచేసే రోడ్డు పనులను శనివారం ప్రారంభించినారు .రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఉ పముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావుకు నాగులవంచ ,తిరుమలా పురంగ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెండు గ్రామాల గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య, ఆళ్ళ శ్రీనివాసరావు, బండి కొరివి వీరయ్య, బండి సైదులు ,బండి బుసి,గోదా రామారావు, శ్రీను, మడుపల్లి రామకృష్ణ, బండి లక్ష్మీపతి, చింతల వెంకటేశ్వరరావు, చింతల రామారావు, కాంట్రాక్టర్లు అశోక్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళల రక్షణకై షీ టీం..






## జిల్లా షీ టీం ఎస్ఐ హేమ

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

మహిళలు, బాలికల రక్షణకు, వారి భద్రతకే షీ టీంలు పని చేస్తుందని జిల్లా షీ టీం ఎస్ఐ హేమ తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు, సిబ్బందికి మహిళలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారి రక్షణ, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, టి సేఫ్ ఆప్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, వరకట్నం తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో పరిధిలో మహిళలు, పిల్లల రక్షణ, భద్రత కొరకు షీ టీంలు, భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. పిల్లలను, మహిళలను ఇబ్బందులు గురి చేసే వారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ తో ప్రజలకు మరింత దగ్గరగా సేవలందిస్తున్నామని, ఏదైనా సమస్య ఉంటే డయల్ 100 కాల్ చేయాలని లేదా స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, లైంగికంగా వేధించడం, వెంటపడటం ఇటువంటి పనులు చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా లైంగికంగా వేధిస్తే భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కొత్తవారిని గుడ్డిగా నమ్మవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక దురాచారాల నిర్మూలన, కుటుంబ అనుబంధాలు, సైబర్ నేరాల పై అవగాహన కల్పిస్తూ, సైబర్ నేరాలపై సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి, మహిళలు, బాలికలను ఎవరైనా వేధిస్తే రామగుండం షీ టీం నెంబర్ 6303923700 కు సమాచారం ఇవ్వాలన్నారు. మహిళలకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీం సిబ్బంది కానిస్టేబుళ్లు శ్రావణ్ కుమార్, సతీష్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నన్నకకు పలువురు నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని

నరసింహపురం గ్రామానికి చెందినటిడిపినాయకులు , హెచ్.పీ గ్యాస్ డీలర్ నన్నక వెంకటారాం తండ్రి నన్నక రామారావు పెద్దకర్మ కార్యక్రమానికి హాజరయి ఫోటో కి పూలు వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు ,మాజీ శాసన మండల సభ్యులు బాలసాని లక్ష్మి నారాయణ, బిఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, తన్నీరు రవి , మాజీ ఎంపీపీ కోప్పూరి పూర్ణయ్య, వివిధ పార్టీల నాయకులు నన్నక గోపాల్ రావు, నన్నక శ్రీనివాసరావు, గురజాల హనుమంతరావు ,వత్సవాయి జానకి రాములు, తేలుకుంట్ల శ్రీనివాసరావు , అంబటి శాంతయ్య , ఆళ్ల పానకాల రావ్ , నన్నక అప్పారావు, మడుపల్లి గోపాలరావు , బ య న బాబురావు, ఏలూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి



## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య మాదిగ

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో అక్టోబర్ 27న నిర్వహించు ఉమ్మడి జిల్లా మాదిగల ధర్మ యుద్ధ సదస్సుకు మాదిగలు, ఉపకులాల సమాజం అధిక సంఖ్యలో తరలివచ్చి, జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య మాదిగ కోరారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని, మాదిగలు, మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాట ఇచ్చి, ఇప్పుడు మాలల ఒత్తిళ్లకు తలొగ్గి, వర్గీకరణ అంశాన్ని జాప్యం చేస్తూ, మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జీడి సారంగం, మండల అధ్యక్షుడు ఆసంపల్లి శివకుమార్, పట్టణ ఇంచార్జ్ చిలుముల రాజు కుమార్, గౌరవ అధ్యక్షులు రాచర్ల సురేష్, అయిందాల సది, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు మాడుగుల రాజుకుమార్, నందిపాటి రాజు కుమార్, చిలుముల కుమార్, కన్నూరి రాజేందర్, రాం వంశీ, ఆసంపల్లి తిరుపతి లు పాల్గొన్నారు.

# నూతన ఏపీఎం రాంబాబును సన్మానించిన జర్నలిస్టు సంఘ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలో నూతన ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన కొమ్ము రాంబాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భం గా ఏపిఎం మాట్లా డుతూ సంఘ బంధాలలో ఎలాంటి అవకతవకలు చదవకుండా చూసుకుంటామని తెలియ జేశారు. రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా సమన్వయంతో ఐకేపీ సెంటర్లను రైతులకు అందుబాటులో ఉండి నడిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి టిడ బ్ల్యూజేఎఫ్ ప్రెస్ సంఘం సభ్యులు ఓరుగంటి సుభాష్, పోతరాజు వెంకన్న, ఎనగందుల అశోక్, అక్కినపల్లి రాములు,బండి కిరణ్,గుండగాని జమున, జానీ, శశిధర్ , తదితరులు పాల్గొన్నారు.

# జెఎంఈటి లకు ఓవర్ మెన్ పదోన్నతులు వెంటనే ఇవ్వాలి



## సిఐటియు ఆధ్వర్యంలో డైరెక్టర్ కు వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న జెఎంఈటి లకు ఓవర్ మెన్ లుగా పదోన్నతులు వెంటనే ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్లో సింగరేణి డైరెక్టర్ పిపి వెంకటేశ్వర రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఏడు సంవత్సరాల కిందట జెఎంఈటి లుగా సింగరేణిలో ఉద్యోగంలో చేరిన వారిలో కొందరికి ఓవర్ మెన్ లుగా పదోన్నతులు ఇచ్చారని, ఖాళీలు ఉన్నప్పటికీ మిగిలినవారికి పదోన్నతులు ఇవ్వకుండా ఆపడం సరైనది కాదన్నారు. వారికి సమయానికి రావాల్సిన పదోన్నతులు వెంటనే విడుదల చేయాలని, ఒకవేళ ఖాళీ లేకపోతే వారికి రావాల్సిన గ్రేడ్ పదోన్నతి అయినా ఇవ్వాలన్నారు. ఓవర్ మెన్ లుగా పదోన్నతులు ఇవ్వక, గ్రేడ్ పదోన్నతులు రాకపోవడంతో వారు మానసికంగా ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు, యాజమాన్యానికి మధ్య వారధిగా పనిచేస్తున్న మైనింగ్ స్టాఫ్ సిబ్బందిని ప్రోత్సహించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై డైరెక్టర్ సానుకూలత వ్యక్తం చేస్తూ, త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐటియు శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి జి బాలాజీ పాల్గొన్నారు.

# ఐటిఐలో అడ్మిషన్ల కొరకు దరఖాస్తులు ఆహ్వానం



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

మండల కేంద్రం లోని ప్రభుత్వ ఐటిఐ నందు ఆగస్టు, 2024 సెషన్ కొరకు ఎన్సివిటి ప్యాట్రాన్ కింద వివిధ ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్ లలో శిక్షణ పొందేందుకు మిగిలిన సీట్లకు 7వ దఫా అడ్మిషన్ల కొరకు ఆన్ లైన్ లో అక్టోబర్ 30లోపు దరఖాస్తులు చేసుకోవాలని పట్టణ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ ప్రభుత్వ ఐటిఐ, ఏటీసీ లలో ఏడవ దశ అడ్మిషన్ల కొరకు అన్ లైన్ లో దరఖాస్తులను దాఖలు చేయాలని సూచించారు. పదో తరగతి మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రతిపాదికన ఎంపిక ప్రక్రియ జరుగుతుందని,అభ్యర్థులు %ష్ట్రజూ://ఱ్ఱ.వశ్రీఖఅస్త్రుఆఖ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ నందు సంబంధిత ధృవపత్రాలతో అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసే సమయంలో పేరు, తండ్రి పేరు, తల్లి పేరు, పుట్టిన తేదీ తదితర వివరాలను ఎస్ఎస్సి మెమో ఆధారంగా నమోదు చేసుకోవాలని, ఒకసారి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసి సీటు పొందిన తర్వాత ఎలాంటి మార్పులకు చేర్పులకు అవకాశం ఉండదని సూచించారు. మొబైల్ నెంబర్ , ఈమెయిల్ ఐడి, అడ్రస్ లు సంబంధిత అభ్యర్థిని మాత్రమే నమోదు చేయాలన్నారు. డ్రాఫ్ట్ మెన్, సివిల్ ట్రేడ్ లో 13 ఖాళీలు, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్ ఏటిసి) ట్రేడ్ లో 14 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

TIMES OF VARTHA (27-10-2024)MADK_times of varha main (13-2).qxd 10/27/2024 6:36 AM Page 5



## మహిళ ఉద్యోగినిలకు కౌన్సిలింగ్




టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వులకు మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ లను సర్ఫేస్ లో వివిధ 16 డెసిగ్నేషన్లో నియమించేందుకు ఏరియాలోని మహిళా ఉద్యోగినీలకు సింగరేణి అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ మేరకు శనివారం ఏరియాలోని కేకే ఓసిపి లో పనిచేస్తున్న మహిళ బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు కమిటీ సభ్యులైన ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఐఇడి డిజిఎం రాజన్న, రామకృష్ణాపూర్ సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఏ జయవాణి లు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు ఎంచుకున్న ఉద్యోగాలకు అనుగుణంగా వారికి తగిన శిక్షణ అందించి, అనంతరం సంబంధిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళా జనరల్ మజ్దూర్లు, బదిలీ వర్కర్లు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ఓసిపి మేనేజర్ రామరాజు, ఏఐటియుసి పిట్ కార్యదర్శి ఎం కుమారస్వామి, సంక్షేమ అధికారి సందీప్ లు పాల్గొన్నారు.

## 'బాలికల కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు'

### ప్రిన్సిపాల్ సదానందంకు అభినందనలు... విద్యాధికారి మదార్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాము. కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాని ఇంటర్మీడియట్ విద్యాధికారి మదార్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. విద్యార్థుల అభివృద్ధికి చక్కగా తరగతులు నిర్వహిస్తూ, సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పించుటకు, అనేక కార్యక్రమాలను చేపట్టడం మంచి పరిణామమని, విద్యార్థులు ఇష్టంగా చదువుకునే వాతావరణం కల్పించిన ప్రిన్సిపాల్ సదానందం, అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని అభినందించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆయన సూచించారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న బానోత్ భీమ్లా నాయక్, డాక్టర్ డోలి సత్యనారాయణ, బొడ్డుపల్లి ఉపేందర్, వేమిశెట్టి కిషోర్ కుమార్ లు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకుని, పని ప్రారంభించి విజయం సాధించాలన్నారు. పిల్లలకు ధైర్యం, నమ్మకం, తల్లిదండ్రులు నేర్పించాలని, వ్యక్తిగత నైపుణ్యాలు పెంచుకున్నప్పుడే అద్భుత విజయాలు సాధ్యమని, గొప్ప గొప్ప వ్యక్తులందరూ ఒకప్పుడు సాధారణ వ్యక్తులేనని, ఆత్మస్థైర్యంతో కష్టపడి ప్రపంచం గర్వించే స్థాయికి ఎదగారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలని, మంచి ఆలోచనలతో, చదువు మీద దృష్టి పెట్టాలని, ధనంలో పేదవాళ్లం కావచ్చు కానీ చదువులో మాత్రం పేద వాళ్ళు ఉండరని, ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వారు సూచించారు. విద్యార్థులు క్రీడలపై కూడా మక్కువ పెంచుకోవాలని, క్రీడలతో మానసిక శారీరక దృఢత్వం ఏర్పడుతుందని, ఇలాంటి సమస్యలనైనా అవలీలగా ఎదుర్కోవచ్చన్నారు. కళాశాలలో చదివే అనాథ పిల్లలకు పూర్తి పరీక్ష ఫీజును చెల్లిస్తామని గ్రంథపాలకుల సంఘం నాయకులు పెండ్లి అశోక్ అన్నారు. అలాగే కళాశాలలో రాణించిన విద్యార్థులకు రోటరీ క్లబ్, వాసవి క్లబ్ ల ద్వారా మంచి బహుమానాలను అందజేస్తామని కార్యదర్శి వేమిశెట్టి కిషోర్ కుమార్ విద్యార్థులకు తెలిపారు. కళాశాలలో చదివే పేద విద్యార్థులకు ఏరే నారాయణ, వివి నాగేందర్ లు పేద విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో




నెల్లికుదురు తెలుగు అధ్యాపకులు దూపటి శ్రీనివాస్, కళాశాల సీనియర్ అధ్యాపకులు కుమార్, రవి కిరణ్, చొప్పరి శ్రీనివాస్, బి శ్రీను, స్వాతి,సురేందర్, సాదికలి, సరిత, కిరణ్ కుమార్, నవీన్, భార్గవి, సృజన, నాగేశ్వరరావు,, పూర్ణిమ బి రవి యాకయ్య అప్రోచ్ రమేష్ భాగ్యలక్ష్మి లక్ష్మి తోపాటు విద్యార్థి బృందం పాల్గొన్నారు.

## తుంగతుర్తి నూతన ఎస్సై క్రాంతి కుమార్‌ను సన్మానించిన టిడబ్ల్యూజేఎఫ్ సంఘం




టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల నూతన ఎస్సై క్రాంతి కుమార్ ను టీ డబ్ల్యూజే ఎఫ్ యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల ఆయన తుంగతుర్తి మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై గారు మాట్లాడుతూ తుంగతుర్తి మండల శాంతి భద్రతల పరిరక్షణ కొరకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. యువత ఎలాంటి మత్తు పానీయాలకు అలవాటు పడకుండా జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓరుగంటి సుభాష్, జమున, శశి ధర్, పోతరాజు వెంకన్న, అశోక్, యాకన్న, అక్కినపల్లి రాములు, బండి కిరణ్ కుమార్, షేక్ జానీ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమయపాలన పాటించని తుంగతుర్తి అగ్రికల్చర్ అధికారులు

### ఆఫీసులో కుర్చీలు ఖాళీ

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండలం శనివారం అగ్రికల్చర్ అధికారులు సమయపాలన పాటించకుండా కాల యాపన చేస్తున్నారు. పలు గ్రామాల నుంచి వచ్చిన రైతులు సమస్యలు కోసం వస్తే ఉదయం 11 దాటిన కూడా విధులకు హాజరు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాల రైతులు మాట్లాడుతూ... ఇప్పటికైనా జిల్లా వ్యవసాయ అధికారులు స్పందించి తమ తమ సమస్యలను తెలియపరచడానికి అధికారులు అందుబాటులో ఉండే విధంగా జిల్లా అధికారులు చూడాలని వారిపై చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల రైతులు కోరారు.

## బాలాజీనగర్ డివిజన్ కార్యకర్తలతో సమీక్షా సమావేశం

### ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి వచ్చేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి : కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలాజీనగర్ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రిగా కేటిఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని, హైదరాబాద్ మహా నగరాన్ని ప్రపంచంలోనే ప్రత్యేకమైన నగరంగా తీర్చిదిద్దారని తెలిపారు. గత పదినెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని రంగాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనుల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా వెచ్చించలేని స్థితికి జిహెచ్ఎంసి, జలమండలి విభాగాలు చేరాయని అన్నారు. గత ప్రభుత్వంలో వేలకోట్ల రూపాయలతో కూకట్పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు.. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళదామని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా మళ్ళీ తిరిగి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందటం ఖాయమన్నారు. అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనతో ప్రజలు ఇప్పటికే విసిగెత్తిపోయారని తెలిపారు.. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ మేరకు నాయకులు, కార్యకర్తలు అందరూ తమదైన కృషి చేయాలి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్



డివిజన్ కార్పొరేటర్ శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, జనరల్ సెక్రటరీ వెంకటేష్ చౌదరి, బిఆర్ఎస్ నాయకులు పాతూరి గోపి, మహిళామణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## భారతి విద్యాలయ స్కూల్లో ఆకర్షణీయంగా ఎడ్యుకేషన్ ఎక్స్ పో షో..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ భారతి విద్యాలయ పాఠశాలలో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఎక్స్ పో షో ఆకర్షణీయంగా జరిగింది. శనివారం పాఠశాల ప్రాంగణం లో ఎల్.కె.జి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు వివిధ రకాల నమూనాలు,ప్రాజెక్ట్స్ తయారు చేసి తీసుకొని వచ్చారు.పిల్లలు తెచ్చిన నమూనాలను పాఠశాల ఛైర్మెన్ ఇంద్రసేరెడ్డి,హెడ్మాస్టార్, ఉపాధ్యాయురాళ్లతో కలిసి సందర్శించారు.విద్యార్థులు వారు తెచ్చిన ఇన్నోవేటివ్ ల గురించి చక్కగా వివరించారు. అనంతరం ఛైర్మెన్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలో ఉన్న ప్రతిభకు పదునుపెట్టడానికి ఇలాంటి ప్రదర్శనలు తోడ్పడుతాయని, పిల్లలు తెచ్చిన ప్రదర్శనలు ఆకర్షణీయంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లితండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలి కొదిలేసింది అన్న ఎమ్మెల్యే కృష్ణారావు వ్యాఖ్యలను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, శనివారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గతంలో 10 సంవత్సరాలు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలో 95 శాతం పనులు పూర్తి చేశామని ఎన్నికల సందర్భంగా పేర్కొన్న కృష్ణారావు మళ్లీ నేడు పెండింగ్ పనులు పూర్తికి కృషి చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల ముందు చెప్పినట్టు 95 శాతం పనులు పూర్తి చేస్తే ఇంకా చేయటానికి ఏమీ మిగిలి ఉండవని అయినా పదేపదే కృష్ణారావు నేను అభివృద్ధి చేస్తున్నాను, నేను అభివృద్ధి చేస్తున్నాను అంటూ గొప్పలు చెప్పుకోవడాన్ని బండి రమేష్ ఎద్దేవా చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి 10 ఏళ్లలో చేయని పనులను, సగం చేసి వదిలేసిన పనులను రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని బండి రమేష్ పేర్కొన్నారు. తన అసమర్థ నిర్వాకాన్ని ఎమ్మెల్యే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పై వేయాలని చూస్తున్నట్లు ఉందన్నారు. నియోజకవర్గంలో చేయాల్సిన పనులన్నీ పూర్తయ్యాయి అని చెప్పే ఎమ్మెల్యే ఇంకా చేయాల్సినవి ఏమున్నాయో ప్రజలకు తెలియచెప్పాలన్నారు.ఎమ్మెల్యే గా రెండుసార్లు చేయని అభివృద్ధి ఈ తొమ్మిది నెలల్లో ఎమ్మెల్యేగా ఏం చేశారో చెప్పాలని బండి రమేష్ ప్రశ్నించారు..

## వెంపటి సంఘుబందం వన్‌లో గోల్మాల్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి




సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయం శనివారం సంఘ బంధం సభ్యులు నిరసన తెలిపారు.వెంపటి ఐకెపి సెంటర్ వరి కొనుగోలు కేంద్రానికి రూ.4 లక్షల14వేలు మంజూరయ్యాయని ఆ నగదును వెంపటి గ్రామ వి.బి.కే దుబ్బాక విజయలక్ష్మి వాడుకున్నారని ఆరోపంచారు.2020-21 సంవత్సరంలో ఖరీఫ్ రబిలో వడ్లు సేకరించి జూలై 5,2022 కమిషన్ బాపతు డబ్బులు వచ్చాయని.సంఘబంధంలో సభ్యులమైన మాకు గత సంవత్సరము రెండు లక్షల రూపాయలు మా సంఘం సభ్యులకు ఇచ్చారు. ఇంకా రూ.2లక్షల 14వేలు డబ్బులు ఇవ్వకుండ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంలో సంఘం సభ్యులు అందరము ఏపిఎంకి రాతపూర్వకంగా వినతి పత్రం అందజేశాము. వెంటనే అధికారులు స్పందించి మా డబ్బులు మాకు ఇప్పించి ఆమెను సంఘ బంధం నుంచి తొలగించాలని సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. లేని యెడల జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి తుంగతుర్తి పీఎస్‌లో కేసు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పి వినోద, టీ ధనమ్మ, పి ఉమా, కే ముత్తమ్మ, యాకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సందర్శించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

### ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం అభినందనీయం : వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




శ్రీ కీర్తి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గాంధీ నగర్ లో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వైద్య శిబిరాన్ని సందర్శించి, స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బి.పి, షుగర్ వంటి అన్ని జనరల్ పరీక్షలు ఉచితంగా నిరవహిస్తు, ఉచితంగా మందులు కూడా అందిస్తున్న కీర్తి హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య నిపుణులు అందిస్తున్న సలహాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాండుగౌడ్, శివరాజ్ గౌడ్, సిహేచ్ భాస్కర్, ప్రభాకర్, సదానంద్ గౌడ్, మల్లేష్, మహేష్, రమాదేవి, కుమార్, మదురెడ్డి, అజయ్, శ్రీను, కాలనీ వాసులు, వైద్య సిబ్బంది సురేందర్ రెడ్డి, రమేష్, నిహారిక, అనిల్, కావ్య, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (27-10-2024)MADK_times of varha main (13-2).qxd 10/27/2024 6:36 AM Page 6



# మూసి ప్రక్షాళనతో కడతేరనున్న ప్రజల కష్టాలు

**మూసి పారివాహక ప్రాంత ప్రజల కష్టాలను కడ తీర్చడానికి ఉద్యమిస్తాం**

**ప్రతిపక్షాలు అడ్డుకుంటే తరిమికొడుదాం..**

**సిఎం రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రతిష్టాత్మక మూసీ నది ప్రక్షాళనక మద్దతు పలుకుదాం**

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,**

**పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,**

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంల పిలుపు**






టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

మూసీ నది నేటి కృష్ణానది ఉపనది. పూర్వం ఈ నదిని ముచుకొండ నది అని పిలిచేవారు. హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు 1578లో నాటి పాలకులు నిర్మించారు. అటువంటి పవిత్రమైన మూసీ నది 1980 దశకంలో హైదరాబాద్ నగర శివారులలో వేలాదిగా నిర్మితమైన రసాయన, ఇతరేతర పరిశ్రమల వ్యర్థ పదార్థాలను మూసీ నదిలో ప్రవహింప చేయడంతో నేడు మూసి పరీవాహక ప్రాంత భూగర్భ జలాలను విషతుల్యం కావడండంతో ప్రజలు వయసులోనే వారుసర్వం కోల్పోయే దశకు చేరుకుంటుంన్నారని భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేసారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గంలోని పోచంపల్లి మండలం పిల్లాయి పల్లి కాలువ నుండి మక్తల్ అనంతరం బ్రిడ్జి వరకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సారథ్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసి ప్రక్షాళన పాదయాత్ర విజయవంతంగా కొనసాగింది. ఈ యాత్రను రాజకీయాలకతీతంగా ప్రజలు అన్నదాతలు అన్ని వర్గాల ప్రజలతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సేవాదళ్ నాయకులతో పాటు తమ జిల్లాకు పొరుగున ఉన్న నటువంటి హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిక తరలివచ్చి ప్లే కార్డులతో మద్దతు పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతంగా చేపట్టిన మూసి ప్రక్షాళన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ బేషరతుగా మద్దతు పలకాలని వారు పిలుపునిచ్చారు. కొన్ని దశాబ్దాలుగా మూసి పారివాహక ప్రాంత భూగర్భ జలాలు విషతుల్యం కావడంతో రైతులు, ప్రజలు యవ్వనంలోనే ముసలి వారవుతున్నారనీ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విష పూరిత మూసి కాలువల నీరు తాగిన మూగజీవులు మృతి చెందుతున్నాయని, చెరువులలోని చేపలను తిన్న ప్రజలు అనేక రోగాల పాలవుతున్నారని వారు వివరించారు. ఈ నేపథ్యంలో మూసీ నదిని కాపాడుకోవడానికి ముక్తకంఠంతో అడ్డుపడుతూ వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలను మూకుమ్మడిగా అడ్డుకోవాలని వారు ప్రజలతో పిలుపునిచ్చారు. గతంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గంగానది పక్షాన చేపడితే భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు గొప్ప పనిగా అభినందించారని, అయితే తెలంగాణ ప్రజలకు శాపంగా మారిన మూసీ నది పక్షాన చేపట్టితే వారు అడ్డుకోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూసి జీవనదిని రక్షించేందుకు చేపట్టిన సుందరీకరణ బృహత్తర ప్రణాళికను సిద్ధం చేస్తుంటే బిజెపి, టిఆర్ఎస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష నేతలు సహేతుకమైన సలహాలు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పై



విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని వారు నిశితంగా విమర్శించారు. మూసి నది ప్రక్షాళన కోసం తరలివస్తున్న వేలాదిమంది ప్రజల, రైతుల ఆకాంక్షలను చూసి ప్రతిపక్షాలు పద్ధతి మార్చుకొని సహకరించాలని వారు హితవుపలికారు. పిల్లాయిపల్లి మూసి కాలువ నుండి మక్త్ అనంతరం బ్రిడ్జి వరకు సాగిన మహా పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టడం జరిగిందని తెలిపారు. ఈ బృహత కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, బీబీనగర్, పోచంపల్లి మండలాల జడ్పిటిసిలు ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సేవాదళ్ నాయకులు ప్రజాప్రతినిధులు,భువనగిరి మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఫ్లోర్ లీడర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గ సభ్యులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, పోచంపల్లి బీబీనగర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ప్రారంభించిన పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం శనివారం హైదరాబాదులోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి. టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే ముఖ్యమని, కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పార్టీ సభ్యత్వాన్ని రెన్యువల్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లాది హనుమంతరావు, సాదినేని హనుమంతరావు, మధిర మండల నాయకులు మార్నీడు పుల్లారావు, బోనకల్ మండల నాయకులు రావుట్ల సత్యనారాయణ , మహిళా నాయకురాలు తాతా మాధవి, బొర్రా మాధవి,బొర్రా విజయ్, వట్టికొండ మోహన్ రావు అంగడాల గోపి, తదితరులు పాల్గొన్నారు

# గ్రామ సమస్యలపై కలెక్టర్‌కి వినతి

**బీసీ సెల్ మండల అధ్యక్షులు పాపారావు**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ను శనివారం ఆళ్లపాడు గ్రామానికి చెందిన బీసీ సెల్ మండల అధ్యక్షులు కందుల పాపారావు మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో ఉన్నటువంటి డ్రైనేజీ వ్యవస్థ గురించి, పంట నష్టపరిహారం, వివిధ అంశాలపై కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందించి ఆళ్లపాడు గ్రామంలో పర్యటించాలని కోరారు.

# సూర్య నేటి దినపత్రిక పుస్తక ఆవిష్కరణ

**కార్యక్రమంలో పాల్గొన్న అన్ని పార్టీల నాయకులు**

**- ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన అంకిరెడ్డి కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



సూర్య నేటి దినపత్రిక 18వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను జిల్లా రైతు సమన్వయం సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. శనివారం చంద్రుగొండ మండల కేంద్రంలో సూర్య 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, తెలుగుదేశం, సిపిఎం, సిపిఐ, సిపిఐ, ఎంఎల్ న్యూడెమోక్రసీ, బీఎస్పీ, పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొని సూర్య దినపత్రికకు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని. అలాగే వారికి ప్రభుత్వం ఇంటి స్థలం,ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు, జర్నలిస్ట్ కుటుంబాలకు హెల్త్ కార్డులు,జర్నలిస్ట్ అందరికీ రూ 10 లక్షల ప్రమాద బీమా,రైల్వే పాసులు,ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య బోధన,అందించి వారి సేవలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టిఆర్ఎస్,బిజెపి,టిడిపి సీపీఐ,సిపిఎం,న్యూ డెమోక్రసీ,బీఎస్పీ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు వివిధ పత్రికలకు చెందిన పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



మండల పరిధిలోని తిప్పనపల్లి తండా లోని గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎం సత్యనారాయణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలలోని రిజిస్టర్లను పరిశీలించారు అనంతరం పాఠ్యాంశాల వారీగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మధ్యాహ్న భోజనం పథకాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇస్లావత్ వీరన్న, ఉపాధ్యాయుడు డి నాను, సిఆర్పి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

**కేసీఆర్, గాదరి కిషోర్ చిత్ర పట్టలకు పాలాభిషేకం**

**మామిడాల గ్రామ రైతాంగం, ప్రజలు**

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కంటే మంచిగా పరిపాలన చేస్తారని ఆశించి ప్రజానికం కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనారని, రైతు బంధు పథకం ఎకరాకు రెండు పంటలకు 15000 ఇస్తామని, ఆసరా పింఛన్లు నెలకు 4000 ఇచ్చి ఆదుకుంటామని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద లక్షతో పాటు తులం బంగారం పెళ్లి కానుకగా అందిస్తారని ఆశతో, రైతాంగానికి ఉచితముగా సాగుకు 24 గంటల కరెంటు సబ్సిడీపై విత్తనాలు ఎరువులు, యంత్ర పరికరాలు తో పాటు మహిళలకు నెలకు 2,500 ఇచ్చి భరోసా కల్పిస్తామన్నారు. సబ్సిడీపై గ్యాస్ తదితర హామీలు ఇచ్చి అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమైనారని పరిపాలన సక్రమంగా చేయడం లేదని ఉద్యోగాలు సకాలంలో సాగుకు గోదావరి నీళ్లు విడుదల చేయకపోయినారని ఆశించిన స్థాయిలో సాగు చేసుకోలేకపోయినామని రైతాంగం చెబుతున్నారు. అందుకే మళ్ళీ మాజీ సీఎం కేసీఆర్ కావాలి తుంగతుర్తి నియోజకవర్గానికి 6000 కోట్లతో అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ రావాలి అని కోరుతూ శనివారం నాడు తిరుమలగిరి




మండలంలోని మామిడాల గ్రామ రైతాంగం, ప్రజలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ గార్ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

# పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన-ఈగ మల్లేశం

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వివిధ కారణాల చేత మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించారు. వర్ధన్నపేట పట్టణానికి చెందిన బరిగెల కొమ్మాలు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలోని ఫిరంగడ్డకు చెందిన పూజారి శ్రీనివాస్ తల్లి పూజారి లక్ష్మి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిదంగా పట్టణానికి చెందిన బొమ్మగాని సారంగపాణి శనివారం మృతి చెందగా మృతదేహాన్ని సందర్శించి భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిలువేరు కుమారస్వామి, తూళ్ళ కుమార స్వామి, నిమ్మాని సోమేశ్వర రావు, సుధాకర్, బక్కతట్ల రాజు, పూజారి సురేష్, ఐత యాకాంతం, సారయ్య, కొండేటి శ్రీనివాస్, కరిమిల్ల సంపత్ రావు, చిమ్మని గోపి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలందరికీ బతుకమ్మ చీరలు ఇవ్వాలి

**భోగి కృష్ణయ్య డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర తొలి పండుగ అయిన బతుకమ్మకు మహిళలందరికీ గత ప్రభుత్వం చీరలు పంపిణీ చేసింది. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కొంతమందికి మాత్రమే చీరలు పంపిణీ చేయడంపై బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కేవలం డ్వాక్రా మహిళలకు, ఎస్టీలకు, మాత్రమే చీరలు పంపిణీ చేయడంపై ఆయన ప్రభుత్వ తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర తొలి పండుగను మహిళలు ఘనంగా నిర్వహించుకునేందుకు గత ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ బతుకమ్మ పండుగకు ముందే చీరలు పంపిణీ చేసిందని. కానీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కొంతమందికి మాత్రమే అది కూడా బతుకమ్మ పండుగ అయిపోయిన తర్వాత చీరలు పంపిణీ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న



మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షుడు భూక్యా రాంపండు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
27-10-2024


## అనారోగ్య బాధితురాలికి పరుపాటి శ్రీనివాస రెడ్డి ఆర్థిక సాయం

టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:




రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన చిర్ర ఈరమ్మ (మాజీ వార్డ్ మెంబర్) గత కొద్ది రోజులుగా డెంగ్యూ జ్వరంతో తీవ్రంగా బాధపడుతూ తొర్రూర్ పట్టణంలోని యాదగిరి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, సమాచారం అందుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస రెడ్డి శనివారం ఆసుపత్రికి వెళ్లి, బాధితురాలిని కలిసి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి రూ.10వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈరమ్మకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈరమ్మ కుటుంబ సభ్యులు చిర్ర సప్తగిరి, యుగంధర్, లేతకుల మహేందర్ రెడ్డి, యాదవ రెడ్డి, సురేందర్ రెడ్డి, కోల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ వర్సిటీకి మేఘా చేయూత

(మొదటి పేజీ తరువాయి)..



హైదరాబాద్ శివార్లలోని కందుకూరు మండలంలో మీర్‌ఖాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆగష్టులోనే యూనివర్సిటీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అక్కడ అధునాతన బోధన సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. సిఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. అకాడమిక్ బిల్డింగ్, వర్క్‌షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామని మెఘా కంపెనీ ఎండి కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్ నిపుణులతో తయారు చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూనాలను, డిజైన్‌లను ఈ సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్‌లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన చెప్పారు.

## కాంగ్రెస్‌లో కష్టపడే ప్రతి కార్యకర్తకు అవకాశాలు వస్తాయి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షుడు మంఖాల దాసు





టైమ్స్ఆఫ్ వార్త-ఖమ్మం:

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలు అందరికీ అవకాశాలు వస్తాయని అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తల సర్వసభ్య సమావేశం ఖమ్మం డీసీసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయా లలో సేవాదళ్ పాత్ర ముఖ్యభూమికను పోషించిందన్నారు. పార్టీ పటిష్ట నిర్మాణంలో ముందుండి, ఎన్నో విజయాలను అంచించిందన్నారు. నాటి స్వాతంత్ర్య పోరాటం నుంచి, నేటి వరకు సేవాదళ్ సైన్యం కాంగ్రెస్‌కి అండగా ఉంటూ, పార్టీ విజయాలలో కీలక పాత్రను పోషించిందన్నారు. అలాగే బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ సేవదళ్ ను పటిష్టం చేయాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షునిగా సందీప్ నియామకం

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



తెలంగాణ ఉద్యమ కారులా ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రాష్ట్ర కళాకారుల విభాగం కన్వీనర్ ఎల్లా పోశెట్టి ఆద్వర్యంలో వరంగల్ జిల్లా అధ్యక్షులుగా పోలేపాక సందీప్ ని నియమిస్తూ నియామక పత్రాన్ని శనివారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 20 సంవత్సరాలుగా కళా రంగంలో ఉంటూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ధూమ్ దాం, సకలజనుల సమ్మె, వంటావార్పు, రైల్ రోకో నిరాహార దీక్షలలో పాల్గొంటూ, తన వంతు బాధ్యతగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కళాకారునిగా కళాబృందం తోటి అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం జరిగిందన్నారు. రాష్ట్రం సిద్ధించాక గత పది సంవత్సరాలుగా నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని, అర్హులైన కళాకారులకు సబ్సిడీ ద్వారా ఉపాధి కల్పించాలని, అర్హులైన పేద కళాకారులకు, సొంతిల్లు నిర్మించాలని, తెలంగాణ రాష్ట్ర కళాకారుల నాయకులు గడ్డం సుధాకర్ వరంగల్ తో పనిచేస్తున్నందుకు గుర్తించి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా కళాకారులు విభాగం అధ్యక్షునిగా నియమిస్తున్నట్టు ఎల్ల పోశెట్టి తెలిపారు. ఈ అవకాశం కల్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాసరావు, రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి, ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారుల సంఘ నాయకులు గడ్డం సుధాకర్ లకు సందీప్ కృతజ్ఞతలు తెలిపారు. వీరి ఎన్నిక పట్ల పలువురు రాష్ట్ర ఉద్యమకారుడు కొల్లూరి యోగానంద్, కర్ని రవీందర్ మండల నరసింహా రాములు, కత్తెరపల్లి వేణు, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, బక్కి రంజిత్, జినుక రమేష్, వేల్పుకొండ రాజేష్ లు అభినందనలు తెలిపారు. అనంతరం సందీప్ మాట్లాడుతూ... రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎలాంటి కార్యక్రమాలకైనా ముందుండి, ముందుకు తీసుకెళ్తానని అందరికీ కృజ్ఞతలు తెలిపారు.

## వాయువ్య పాక్‌లో ఆత్మాహుతి బాంబు దాడి..8 మంది మృతి



పాకిస్తాన్‌లోని కల్లోలిత ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రంలో ఒక పోలీస్ పికెట్ లక్ష్యంగా శనివారం జరిగిన ఆత్మాహుతి బాంబు దాడిలో ఆరుగురు భద్రత విభాగం సిబ్బందితో సహా కనీసం ఎనిమిది మంది వ్యక్తులు మరణించగా పలువురు గాయపడ్డారు. ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులోని ఉత్తర వజీరిస్తాన్ గిరిజన జిల్లా మీర్ అలీ తెహసీల్‌లోని అస్లామ్ చెక్ పోస్ట్ వద్ద ఈ పేలుడు సంభవించినట్లు అభిజ్ఞ వర్గాలు తెలియజేశాయి. మూడు చక్రాల వాహనాలపై వచ్చిన బాంబర్లు చెక్ పోస్ట్‌ను, భద్రత దళాల వాహనాలనుఢీకొన్నారు. ఈ సంఘటనలో నలుగురు పోలీస్ సిబ్బంది, ఇద్దరు సైనికులు, ఇద్దరు పౌరులు హతులయ్యారు. ఈ పేలుడులో ఇంకా అనేక మంది గాయపడగా, వారిని మీరాన్ షా ఆసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య పెరగవచ్చునని ఆ వర్గాలు సూచించాయి. తాలిబన్‌లు 2021లో ఆఫ్ఘనిస్తాన్‌లో అధికారంలోకి తిరిగి వచ్చిన తరువాత పాకిస్తాన్‌లో ఉగ్ర దాడుల పెరుగుదల కానవచ్చింది. ఆఫ్ఘన్ సరిహద్దును ఆనుకుని ఉన్న రాష్ట్రాలు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, బలూచిస్తాన్‌లలో చాలా వరకు ఉగ్ర సంఘటనలు చోటు చేసుకున్నాయి.

## చేరికలు ఆగలేదు.. ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం..

### విద్యుత్ చార్జీలు పెంచం

### ఖర్గే, రాహుల్‌లను కలిసిన పిసిసి అధ్యక్షుడు

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఆగలేదని పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. త్వరలోనే మరిన్ని చేరికలు ఉం టాయని అన్నారు. పార్టీలో ఉన్నవారిని కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని బిఆర్ఎస్ నాయకులు చెప్పుకుంటున్నారన్నారు. వాస్తవానికి కెటిఆర్‌తో సన్నిహితంగా ఉండే వారు, ఆయన వెనక తిరిగేవారే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మహేశ్ కుమార్ అన్నారు. కెసిఆరే కనిపించడం లేదు అలాంటప్పుడు ఎవరిని చూసి బిఆర్ఎస్‌లో కొనసాగుతారని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న మహేశ్ కుమార్‌గౌడ్ శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఇప్పటికే తమ పార్టీలో చేరిన వారిని సాంకేతిక కారణాల వల్ల అధికారికంగా ప్రకటించడం లేదన్నారు. ఫిరాయింపులపై కోర్టుదే తుది నిర్ణయం అన్నారు. పార్టీలోకి కొ త్తగా వచ్చిన వారికి, పాత వారికి మధ్య కొన్ని ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమేనని, అయితే ఇరువైపుల నచ్చజెప్పడానికి పిసిసి ప్రయత్నం చేస్తుందని వివరించారు. పార్టీమెన్‌గా తనను అందరూ గౌరవిస్తున్నారని పేర్కొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యేను చేర్చుకునే అంశాన్ని జీవన్‌రెడ్డికి చెప్పాకే చేర్చుకున్నామని మహేశ్ కుమార్‌గౌడ్ వివరించారు. జీవన్‌రెడ్డికి పార్టీ, తాము అండగా ఉంటామని అన్నారు. జీవన్‌రెడ్డి అనుచరుడి హత్యపై విచారణ చేయాలని సీఎం కార్యాలయం నుంచే ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. మంత్రివర్గ విస్తరణ అంశం పార్టీ అధిష్ఠానం, ముఖ్యమంత్రి పరిధిలో ఉందన్నారు. విస్తరణ ఎప్పుడు చేయాలన్నది వారి నిర్ణయమేనని అన్నారు.

### పొంగులేటి చెప్పిన బాంబులపై నేనూ ఎదురుచూస్తున్నా

దీపావళికి ముందు పొలిటికల్ బాంబులు పేలబోతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా, 'పొంగులేటి పొలిటికల్ బాంబులపై నేనూ ఎదురు చూస్తున్నాను' అని మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు తదితర అన్ని కేసులపై విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారమని, దీనిపై కేంద్ర చట్టాలు కఠినంగా ఉన్నాయని గుర్తు చేశారు. ఏ కేసును కూడా తాము నీరుగార్చే ప్రయత్నం చేయడం లేదని అన్నారు.

### కొండా సురేఖ అలా మాట్లాడి ఉండాల్సింది కాదు

అక్కినేని నాగార్జున కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ 'అలా మాట్లాడి ఉండాల్సింది కాదు' అని అభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా ఆమెను ట్రోల్ చేసిన బాధలో, ఆక్రోశంతో అలా మాట్లాడి ఉండవచ్చు, కానీ అలా మాట్లాడటం సబబు కాదని హితవు పలికారు.

### ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం..

### విద్యుత్ చార్జీలు పెంచం

ఆరు గ్యారంటీలను తూ.చ తప్పకుండా అమలు చేసి తీరుతావనని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక వెసులుబాటు తమకు లేకపోవడం వల్ల అన్ని గ్యారంటీల అమలుకు కొంత ఆలస్యం జరుగుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉండగా, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.8 కోట్ల అప్పు చేయడం వల్లనే కొంత ఇబ్బంది ఎదురైనా ఏ పథకాన్ని తాము అపలేదని అన్ని హామీలను త్వరలోనే అమలు చేస్తామని వివరించారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల పడుతున్న ఇబ్బందులను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. వారు పదేండ్లలో విడతల వారీగా చేసిన రుణమాఫీ కంటే తాము చేసిందే ఎక్కువేనని అన్నారు. కెసిఆర్ మాదిరిగా తాము ప్రజలను మోసం చేయమని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని అన్నారు. విద్యుత్ చార్జీలను పెంచే ఆలోచన లేదని ఆయన స్పష్టం చేశారు. హైడ్రా కూల్చివేతల్లో ఏ ఒక్క పేద ఇల్లు కూల్చకపోయినా బీఆర్ఎస్ సోషల్‌మీడియా ప్రభుత్వాన్ని బదునామ్ చేస్తుందని ఆరోపించారు. విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెడుతూ పట్టుకునే అవకాశం లేకుండా సోషల్ మీడియాను విదేశాల నుంచి నడిపిస్తుందని ఆరోపించారు. వయనాడ్‌లో జరిగినట్టు విధ్వంసం జరగకూడదనే మూసీ ప్రక్షాళన చేపట్టామని, విడతల వారిగా చేస్తామని, పేద



ప్రజలకు అన్యాయం జరుగనీయమని స్పష్టం చేశారు. అన్ని అనుమతులు ఉన్న ఇండ్లను కూల్చమని స్పష్టం చేశారు. సిఎం సోదరుడు తిరుపతిరెడ్డి తన ఇళ్లు నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కూల్చమని చెప్పినప్పటికీ, కోర్టు మార్గదర్శకాల వల్ల కూల్చలేదని మహేశ్‌కుమార్‌గౌడ్ వివరించారు. జీవో 29 వల్ల ఎవరికీ నష్టం లేదన్నారు. మరి ఆందోళన ఎవరు చేశారో, ఎందుకు చేశారో తెలియడం లేదని మహేశ్‌కుమర్ గౌడ్ పేర్కొన్నారు.

### ఖర్గే, రాహుల్‌లను కలిసిన పిసిసి అధ్యక్షుడు

ఏఐసిసి అధ్యక్షుడిగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న మల్లికార్జున ఖర్గేకు పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఢిల్లీకి వెళ్లిన పిసిసి అధ్యక్షుడు శనివారం ఖర్గేతో పాటు ఏఐసిసి అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతోనూ సమావేశమయ్యారు. శనివారం రాహుల్ గాంధీతో 10 నిమిషాల పాటు సమావేశం అయిన టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు పార్టీ పరంగా తాను ఎన్నికై 50 రోజుల పాటు జరిగిన పలు ముఖ్యమైన రాజకీయ కార్యక్రమాల వివరాల గురించి పిసిసి అధ్యక్షుడు రాహుల్‌కు తెలియచేశారు. ఏఐసిసి అధ్యక్షుడిగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి తదితరులు ఓ ప్రకటలో శుభాకాంక్షలు తెలిపారు.

## వచ్చే నెల 30లోపు కులగణన

(మొదటి పేజీ తరువాయి)..



సర్వేను పూర్తిగా పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రజలందరూ సరైన సమాచారాన్ని సర్వే అధికారులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చాలా కాలంగా కుల గణనకు డిమాండ్ చేస్తున్న సంఘాలు సైతం ప్రభుత్వం చేపట్టబోయే ఈ ప్రక్రియకు సహకరించాలని కోరారు. ఆర్థిక పరిస్థితి సంక్లిష్టంగా ఉన్నప్పటికీ ఉద్యోగులకు ఒక్క డీఏ ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకరించిందని తెలిపారు. ఫలితంగా రాష్ట్ర ఖజానాపై ఏడాదికి రూ.3 వేల కోట్లు, నెలకు సగటున రూ.230 కోట్ల భారం పడుతుందని పొన్నం ఈ సందర్భంగా విశ్లేషించారు.
అయినా 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏల్లో ఒకదాన్ని తక్షణమే ఇచ్చేందుకు మంత్రివర్గం నిర్ణయించిందని తెలిపారు. ఈ విషయాన్ని ఉద్యోగులందరూ సహృదయంతో అర్థం చేసుకోవాలని కోరారు. ప్రతిపక్షాలు దీనిపై రాజకీయాలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

### ఆచితూచి అడుగులేయాలి

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత సంక్లిష్టంగా ఉన్న తరుణంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు కిందిస్థాయిలో ఆచితూచి అడుగులేయాలనే అభిప్రాయం మంత్రివర్గ సమావేశంలో వ్యక్తమైందని సమాచారం. అలాగాకుండా 'కొత్త రోడ్లేస్తాం, కొత్త పాఠశాలలు, కళాశాలలు కట్టిస్తాం' అంటూ ఇబ్బడి ముబ్బడిగా హామీలిస్తే ఆ తర్వాత వాటిని అమలు చేయలేక ఇబ్బంది పడాల్సి వస్తుందంటూ మంత్రులు అభిప్రాయపడ్డట్టు వినికిడి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలనే అమలు చేయలేక ఇప్పటికే సతమతమవుతున్న తరుణంలో ప్రజలు, పార్టీ క్యాడర్ మెప్పు కోసం లేనిపోని వాగ్దానాలు చేస్తే ముమ్ముందు వారికి సమాధానం చెప్పుకోలేని పరిస్థితి వస్తుందనే అభిప్రాయం మంత్రివర్గ సహచరుల్లో వ్యక్తమైనట్టు తెలిసింది.

## ఐఫోన్ 16పై నిషేధం

ప్రముఖ సెల్‌ఫోన్ల తయారీ సంస్థ యాపిల్‌కు షాక్ ఇస్తూ ఇండేనేషియా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఇండోనేషియా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సంస్థతో పాటు ఆ సంస్థ ఫోన్లు వాడే వినియోగదారులకుఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇండోనేషియా ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయం ఏమిటంటే, యాపిల్ విడుదల చేసిన తాజా మోడల్ ఐఫోన్ 16పై నిషేధం విధించడం. తమ దేశంలో ఆ ఫోన్ విక్రయాలు, వినియోగంపై ప్రభుత్వం ఆంక్షలు పెట్టింది. ఐఫోన్ 16ను ఇతర దేశాల్లో కొనుగోలు చేసినా తమ దేశంలో వాడడంపైనా సర్కార్ నిషేధం విధించింది. ఇండోనేషియా పరిశ్రమల శాఖ మంత్రి గమివాంగ్ కర్తసస్మిత ఈ విషయం వెల్లడించారు. ఇండోనేషియాలో యాపిల్ ఐఫోన్ 16 వాడేందుకు ఐఎంఇఐ సర్టిఫికేషన్ లేదని మంత్రి తెలిపారు. ఇంతకు ప్రభుత్వం ఎందుకు ఈ నిర్ణయం తీసుకుందీ అంటే పెట్టుబడికి ఇచ్చిన హామీలను యాపిల్ నెరవేర్చకపోవడమేనని వార్తలు వినిపిస్తున్నాయి. యాపిల సంస్థ 1.71 మిలియన్ రూపాయలు (ఇండోనేషియా కరెన్సీ) పెట్టుబడి పెడతామని హామీ ఇచ్చింది. అయితే. 1.48 మిలియన్ రూపాయలు మాత్రమే పెట్టుబడులు పెట్టిందని, అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని అక్కడి మీడియాలో కథనాలు వచ్చాయి. యాపిల్ సంస్థ తమ హామీని అమలు చేయనందునే ఐఫోన్ 16పై ఈ నిర్ణయం తీసుకున్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి తెలిపారు. ఇండోనేషియాలో విక్రయించాలంటే 40 శాతం స్థానికంగా తయారు చేయాలన్న నిబంధన ఉందని, దానిని అందుకోవడంలో యాపిల్ విఫలం చెందడంతో ఈ పరిస్థితి నెలకొందని మంత్రి చెప్పారు.

## రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ టాప్

(మొదటి పేజీ తరువాయి)..



నిర్వాసితుల పిల్లల కోసం ఇంటి గ్రేటేడ్ పాఠశాలలు కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌లో మౌలిక వసతుల కల్పనకు రూ.10వేల కేటాయించామంటే నగరాభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యం అర్థం చేసుకోవాలని అన్నారు. మూసీ పునరుజ్జీవం, రీజినల్ రోడ్డు, 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ వస్తున్నాయని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీలో ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలు, క్రికెట్ స్టేడియం, ఏఐ ప్రాజెక్టులు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నరెడ్కో అధ్యక్షుడు మేక విజయసాయి, ప్రతినిధులు కిరణ్, కాళిదాస్ తదితరులు పాల్గొన్నారు.